# ప్రెస్ రిలీజ్

మెదక్ 17 డిసెంబర్ 2018

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకం కోసం ఆగస్టు 2018 లో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా 10 అక్టోబర్ 2018 రోజున రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇట్టి రాత పరీక్షలో 346 మంది ప్రోవిజనల్‌గా ఎంపిక కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ధర్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక అయిన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవపత్రాలు మరియు గెజిటెడ్ ధృవీకరణతో సహ పత్రాలను తీసుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హాజరు కావాలన్నారు. 19వ తేదీ ఉదయం 11 గంటల నుండి ధృవపత్రాల పరిశీలన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు తప్పకుండా తమ ధృవపత్రాలను తీసుకుని రావాలని సూచించారు.

ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నెంబర్లను కింద జత చేయడం జరిగింది

అభ్యర్థులు తీసుకురావాల్సిన ధృవపత్రాలు

1. పుట్టిన తేదీ ధృవపత్రము
2. కుల ధృవపత్రము ( తహశీల్దారు, ఆర్డీఓ లేదా జిల్లా కలెక్టర్ ద్వారా జారీ చేయబడి ఉండాలి)
3. క్రిమిలేయర్ ధృవపత్రము
4. నివాస ధృవపత్రము
5. విద్యార్హతల ధృవపత్రములు (బోనోఫైడ్‌తో సహా)
6. దివ్యాంగుల అర్హత ధృవపత్రము
7. ఎన్‌సిసి లేదా స్పోర్ట్స్ ధృవపత్రము
8. మాజీ సైనిక ఉద్యోగి ధృవపత్రము
9. ఇతర ధృవపత్రములు

ఎంపికైన అభ్యర్థుల వివరాలు క్లుప్తంగా

| విభాగం | జనరల్ | మహిళలు |
|---|---|---|
| ఎస్సీ | 32 | 16 |
| ఎస్టీ | 14 | 06 |
| బిసి ఏ | 17 | 07 |
| బిసి బి | 20 | 12 |
| బిసి సి | 02 | 01 |
| బిసి డి | 17 | 07 |
| బిసిఈ | 10 | 04 |
| దివ్యాంగులు | 07 | 03 |
| జనరల్ | 89 | 52 |
| ఎక్స్ సర్వీస్‌మెన్ | 07 | -- |
| స్పోర్ట్స్ | 06 | -- |

-------------------------------

జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి గారిచే జారీ చేయనైనది.